పడమర కొండల్లో వాలిన సూరీడ

పగిలిన కోటలనే వదిలిన మారేడా |2|

తడిసిన కన్నుల్లో మళ్ళీ ఉదయించి

కలలో దేవుడిలా కాపై ఉంటావా

నీ అడుగులకే మడుగులు వత్తే వాళ్ళం మేమయ్య

దండాలయ్య దండాలయ్య మాతోనే నువ్వుండాలయ్య |2|

తమనేలే రాజుని మోసే భాగ్యం కలిగిందంటూ

ఈ బండల గుండెలు పొంగి పండగ ఐపోదా

తాను చిందించే చెమటను తడిసే పుణ్యం దొరికిందనుకుంటు

పులకించిన ఈ నేలంతా పచ్చగ ఐపోదా

నీ మాటే మా మాటయ్యా నీ చూపే శాసనమయ్యా

మారాజు నువ్వే తండ్రి నువ్వే కొడుకు నువ్వే

మా ఆయువు కూడా నీదయ్య

దండాలయ్య దండాలయ్య మారాజై నువ్వుండాలయ్య |2|

www.telugulyrics.org